ఓ కన్య నీవు కావాలి...

# శివనివేదన





# కుమారి జీవితం
# ఎంత మహిమాన్వితం !

### కుమారి జీవితం అంటే సంగమయుగంలో సర్వ శ్రేష్ట వరదాని జీవితం !

అటువంటి వరదాని జీవితం డ్రామానుసారం విశేషాత్మలైన మీకు స్వతహాగానే ప్రాప్తించింది. అటువంటి వరదాని జీవితాన్ని సర్వులకు వరదానం, మహాదానం ఇవ్వటంలో గడుపుతున్నారా? స్వతహాగా ప్రాప్తించిన వరదాన రేఖను శ్రేష్ట కర్మ అనే కలంతో ఎంత పెద్దగా గీసుకోవాలనుకుంటే అంత పెద్దగా గీయవచ్చు. ఇది కూడా ఈ సమయం యొక్క వరదానం. సమయం కూడా వరదాని, కుమారి జీవితం కూడా వరదాని మరియు మీ తండ్రి కూడా వరదాత. మీ కర్తవ్యం కూడా - వరదానం ఇవ్వటమే.

### కుమారీలంటే బాప్‌దాదా మరియు బ్రాహ్మణ కులం యొక్క గౌరవం!

ఈ జీవితం ద్వారా 21 జన్మల వరకు భాగ్యరేఖను గీసుకునే అవకాశం ఉంది. 21 వంశాలు సంపన్నంగా చేసుకునే అవకాశం ఇది. కుమారి జీవితంలో ఎంత కావాలనుకుంటే అంత చేసుకోగలరు. ఎందుకంటే మీకు స్వతంత్ర ఆత్మగా ఉండే భాగ్యం ప్రాప్తించింది.

### ప్రతి కన్య అష్ట శక్తి స్వరూపం !

కుమారీలను చూసి బాప్‌దాదాకి చాలా సంతోషంగా ఉంటుంది, ప్రజలకి అయితే కుమారిని చూసి దు:ఖం వస్తుంది. కానీ బాప్‌దాదా దగ్గరకి ఎంత ఎక్కువమంది కుమారీలు వస్తే అంత ఎక్కువ సంతోషంగా ఉంటుంది. ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు - ప్రతీ కుమారి విశ్వ కళ్యాణి, మహాదాని, వరదాని. మీ కుమారి జీవితానికి ఎంత మహత్తు ఉందో తెలిసిందా! విజయదశమికి పూజలో కుమారీలను కూర్చోబెడతారు. అదేవిధంగా బాప్‌దాదా కూడా విజయదశమి జరుపుకుంటున్నారు, ప్రతి కన్య అష్ట శక్తి స్వరూపం.

## కుమారీలంటే శక్తిదళం !

ఇదంతా కుమారీల సేన. ఆ సైన్యం లెఫ్ట్ – రైట్ చేస్తారు కానీ మీరు రైట్ – రైటే చేస్తారు. ఈ సైన్యం చాలా శ్రేష్టం; శాంతితో విజయం పొందుతారు. శాంతితోనే స్వరాజ్యాన్ని పొందుతారు. ఏ అలజడి చేయని పక్కా శక్తిసేన మీరు. సైన్యాన్ని వదిలి వెళ్ళేవారు కాదు. కలలో కూడా మిమ్మల్ని ఎవరూ  కదపలేరు.  సదా బాబా యొక్క సాంగత్యంలో ఉండేవారే కానీ ఎవరి యొక్క సాంగత్యదోషంలోకి వచ్చేవారు కాదు. అందరూ బలశాలులు కదా? మీ చేతిలో విజయీ జెండా ఉంది కదా! విశ్వాధికారిగా అయ్యే టందుకు విశ్వసేవ చేయాలి, హద్దులోని సేవ కాదు. బేహద్ సేవాధారులు ఎక్కడికి వెళ్ళినా కానీ సేవ చేస్తారు.

## కుమారీ అంటే విశేషాత్మ !

విశేషాత్మలు అంటే విశేష కార్యానికి నిమిత్తులు. ఒకొక్కరు విశేష కార్యానికి నిమిత్తమై ఉన్నారు. ఒకొక్క కుమారి 21 కులాలను ఉద్ధరించేవారు. ఇప్పుడు సేవ చాలా ఎక్కువ ఉంది కానీ సేవాధారులు లేరు. మరయితే మీరందరు సేవకి వస్తే ఎంత సేవ అవుతుందో కదా! సాధారణ కార్యం అయితే అందరూ చేస్తారు మీరు విశేష కార్యం చేసి చూపండి.

## కుమారీలు ఎగిరేకళ యొక్క వరదానిలు !

బాబా వారిగా అవ్వటం అంటే ఎగిరేకళ యొక్క వరదానిగా అవ్వటం. ఈ వరదానాన్ని జీవితంలోకి తీసుకురావటం ద్వారా ఎప్పుడూ ఏ అడుగులోను వెనుక ఉండరు. మున్ముందుకి వెళ్ళిపోతూ ఉంటారు. సర్వ శక్తివంతుడైన తండ్రి  తోడుగా  ఉంటే  ప్రతి  అడుగులోను ముందే ఉంటారు. ఏ రకమైన లోటు ఉండదు, సర్వప్రాప్తి స్వరూపంగా ఉంటారు. అందరూ వరదాని కుమారీలే కదా; నెమ్మది నెమ్మదిగా నడిచేవారా లేక ఎగిరేవారా? ఎగిరేవారంటే హద్దు అనే భూమిని వదిలేసినవారు. భూమిని వదిలినప్పుడే ఎగరగలరు కదా! క్రింద ఉండి ఎగరలేరు కదా! క్రింద ఉన్నవాటిని వేటగాళ్ళు పట్టుకుంటారు. క్రిందకి వచ్చారంటే పంజరంలో చిక్కుకు పోతారు. ఎగిరేవారు పంజరంలో ఉండరు.

## కుమారీలు భాగ్యవంతులు !

కుమారీలందరు మీ జీవితాన్ని మీరు నిర్ణయించుకున్నారా? కుమారి అంటేనే జీవితాన్ని నిర్ణయించుకునే సమయం. నిర్ణయించుకోవలసిన సమయంలో బాబావారిగా అయ్యారు,

ఎంత భాగ్యవంతులు మీరు! కొద్దిగా ఆలశ్యం అయినా కానీ పంజరంలోని చిలుకల్లా అయిపోయేవారు. ప్రపంచంలోని ఆత్మలు భ్రమిస్తున్నారు, వెతుకుతున్నారు కానీ మీరు తెలుసుకున్నారు మరియు పొందారు అంటే ఎంత అదృష్టవంతులు! భాగ్యవంతులు! భగవంతుని వారిగా అవ్వటం కంటే పెద్ద భాగ్యం మరేదైనా ఉంటుందా? కుమారీలు పోగొట్టుకునే జీవితం నుండి రక్షించబడి సంపాదించుకునే జీవితాన్ని ఎన్నుకొన్నారు, ఎంత అదృష్టవంతులు! లౌకిక జీవితం అంటే జ్ఞానం ఉండదు కనుక పోగొట్టుకోవటమే పోగొట్టుకోవటం; జ్ఞాని జీవితంలో ప్రతి సెకండు సంపాదనయే సంపాదన.

మామూలు కుమారీలు అనుకుంటూ ఉంటారు – మంచి ఇంటికి వెళ్ళాలి అని. బాబా ఇల్లు ఎంత మంచి ఇల్లు, ఇక్కడ ఏ అప్రాప్తి ఉండదు. ఇటువంటి భాగ్యం కూడా అందరికీ దొరకాలి కదా! అది మీకు దొరికింది కనుక ఓహో నా భాగ్యం! అని పాడుకోండి. చంద్రుని వెన్నెల అందరికీ ఎలాగైతే ఇష్టమనిపిస్తుందో అలాగే జ్ఞాన ప్రకాశాన్ని ఇచ్చేవారిగా అవ్వండి. జ్ఞాన చంద్రుని సమానంగా అవ్వండి. స్వయం యొక్క భాగ్యసితార ఎలాగైతే మెరిసిందో అలా అందరి భాగ్యసితారను మెరిపించండి.

## కుమారి అంటే శివశక్తి స్వరూపం !

కుమారీలందరు స్వయాన్ని శివశక్తిగా భావిస్తున్నారా? శక్తులు సదా ఎక్కడ ఉంటారు? శివునితోనే ఉంటారు కదా! ఎవరు ఎవరితో ఉంటారో వారి సాంగత్యం యొక్క రంగు తప్పక అంటుతుంది కదా! మరయితే బాబా గుణాలు, కర్తవ్యమే మీ గుణాలు మరియు కర్తవ్యం కదా!

## కుమారీలు బాబాకి కుడిభుజాలు !

మీరు బాబాకి కుడిభుజాలే కదా! బాబా సేవలో సదా ఎవరైతే సహయోగిగా ఉంటారో వారే కుడిభుజాలు. అయితే సేవలో సదా సహయోగిగా ఉంటాం అని ధృడ సంకల్పం తీసుకున్నారా? వెళ్ళిన తర్వాత మర్చిపోరు కదా! కుమారీలను చూసి బాప్‌దాదాకి ఎందుకు సంతోషంగా ఉంటుందంటే వీరందరు బాబాకి కుడిభుజాలుగా తయార వుతారని. మీరందరు కుడిభుజాలే కదా! అందరూ బాబాకి కుడిభుజాలే కదా! కుడి భుజం అనగా శ్రేష్ట కర్మ చేసేవారు.

## కుమారి అంటే పూజ్య మహానాత్మ!

ఎక్కడ ఉన్నా కానీ మిమ్మల్ని మీరు పూజ్య మహానాత్మగా భావించి నడవాలి. మీ దృష్టి ఎవరి మీదకి వెళ్ళకూడదు మరియు ఎవరి దృష్టి మీ మీద పడకూడదు. అటువంటి పూజ్యాత్మగా భావించి నడవాలి. కుమారి అనగా మహానాత్మ. పవిత్ర ఆత్మనే మహానాత్మ అని అంటారు. ఈనాటి మహానాత్మలు కూడా మహానాత్మలుగా ఎలా అయ్యారు? పవిత్రత కారణంగానే. కానీ మహానాత్మలైన మీ ముందు వారు గొప్ప కాదు. మీ మహానత జ్ఞాన సహిత అవినాశి మహానత. వారు ఒక్క జన్మలోనే మహాన్‌గా అవుతారు రెండవ జన్మలో మరలా అవ్వవలసి ఉంటుంది కానీ మీరు జన్మజన్మలకు మహానాత్మలు. 21 జన్మలు మహానాత్మగా ఉంటారు. సదా స్వయాన్ని శ్రేష్ట కుమారిగా, పూజ్య కుమారిగా భావించండి. మందిరాలలో శక్తులకు పూజ జరుగుతుంది, ఆ శక్తులు మీరే కదా! ఒకొక్క కుమారి చాలా పెద్ద కార్యం చేయగలరు. విశ్వపరివర్తన చేసేటం దుకు నిమిత్తం అవ్వగలరు.

## ఒక కన్య 100 మంది బ్రాహ్మణులకంటే ఉత్తమం!

ఒక్క కుమారి 100 మంది బ్రాహ్మణులకంటే ఉత్తమం అని అంటారు; ఈ మహిమ ఎందువలన? ఎందుకంటే స్వయం ఎంత శ్రేష్టంగా అవుతారో అంతగానే ఇతరులను కూడా శ్రేష్టంగా చేయగలరు. కుమారీ చిన్నవారు అయినా లేక పెద్దవారు అయినా అందరూ కూడా 100 మంది బ్రాహ్మణులకంటే ఉత్తమమైనవారు. మిమ్మల్ని మీరు ఈవిధంగా భావిస్తున్నారు కదా? ప్రతీ కన్య 100మంది కంటే ఎక్కువ అనే మహిమ ఎందుకు వచ్చింది? ప్రతీ కన్య తక్కువలో తక్కువ 100 మందిని తప్పక తయారు చేస్తుంది అని అర్థం. 100 మంది గొప్పేమీ కాదు, మీరయితే విశ్వమంతటికీ సేవ చేస్తారు కదా! కాలేజీ లేదా స్కూలు కుమారీలు కాదు మీరు; ఈశ్వరీయ విశ్వ విద్యాలయం యొక్క కుమారీలు. కుమారీలను చూసి బాప్‌దాదాకి విశేష సంతోషంగా ఉంటుంది ఎందువలన? ఎందుకంటే ఒకొక్క కుమారి విశ్వకళ్యాణకారి కుమారి అవుతుందని. కుమారీలను సదా పవిత్రంగా భావిస్తారు. కుమారీల పవిత్రత యొక్క మహిమ 100మంది బ్రాహ్మణుల కంటే ఎక్కువ. ఈ చివరి జన్మలో కూడా కుమారీలకు పూజ జరుగుతుంది. భారతదేశంలో  కూడా కుమారీలను బాగా పూజిస్తారు. కుమారీగా ఉన్నంత వరకు అందరూ వారి పాదాలను తాకుతారు; కుమారీకి వివాహం చేస్తే ఆరోజే అందరి పాదాలను తాకాల్సి ఉంటుంది.

## కుమారి అంటే దేవి !

కుమారీలందరు దేవీలు కదా! ఇతర మార్గంలోకి వెళ్ళేవారు దాసి అవుతారు, మహానాత్మలు దేవి అవుతారు. దాసి అయినవారు వంగవలసి ఉంటుంది. మీరందరు దేవిలు కానీ దాసిలు కాదు. చిన్నవారైనా, పెద్దవారైనా పూజ్య దేవీలు. బాబావారిగా అవ్వటం తక్కువ విషయం కాదు. చెప్పడానికి అయితే సహజమే కానీ అసలు మీరు ఎవరివారిగా అయ్యారు? ఎంత ఉన్నతంగా అయ్యారు? ఎంత విశేషాత్మగా అయ్యారు? దేవీలు సదా నవ్వుతూ ఉంటారు; ఎప్పుడూ ఏడవరు. దేవీల చిత్రాల ముందుకి వెళ్ళి చూడండి, సదా నవ్వుతూ ఉంటాయి కదా! దృష్టి ద్వారా లేదా చేతుల ద్వారా సదా ఇచ్చేవారే దేవి. దేవత లేదా దేవి అనగా ఇచ్చేవారు అని అర్థం. ఏమి ఇచ్చేవారు? అందరికీ సుఖం, శాంతి, ఆనందం, ప్రేమ, సర్వ ఖజానాలను ఇచ్చే దేవిలు.

## కుమారీలు స్వతంత్రులు !

కుమారి అంటే స్వతంత్రం. స్వతంత్రత అందరికీ ప్రియంగా అనిపిస్తుంది. అజ్ఞానంలో కూడా అందరూ స్వతంత్రంగా ఉండాలనుకుంటారు. మీ అందరికీ అయితే స్వతంత్రత యొక్క వరదానం లభించింది. అంటే మీరు స్వతంత్రత యొక్క వరదానిలు కనుక అందరికీ ఇదే వరదానాన్ని ఇస్తారు కదా! కుమారీలందరికి మీ శ్రేష్ఠ భాగ్యం గురించి మీకు బాగా తెలుసు కదా? ఎప్పుడూ మీ భాగ్యాన్ని మర్చిపోవటం లేదు కదా! సంగమయుగంలో విశేష లిఫ్ట్ యొక్క గిఫ్ట్ కుమారీలకు లభిస్తుంది. ఎందుకంటే కుమారి జీవితమంటే చింతాముక్త జీవితం. ఇంటి గురించి కానీ, ఉద్యోగం గురించి కానీ ఏ చింత ఉండదు.  ఏ చక్రంలోను చిక్కుకునేవారు కాదు కదా, చక్రం నుండి తప్పించుకున్నారు, స్వతంత్రులు అయితే సేవ చేస్తారు కదా!

## కుమారీలు డబల్ అదృష్టవంతులు !

బ్రాహ్మణాత్మలందరూ అదృష్టవంతులే కానీ కుమారీలు డబల్ అదృష్టవంతులు. కుమారి జీవితంలో బ్రాహ్మణులుగా అవ్వటం అంటే చాలా గొప్ప. ఇది తక్కువ విషయమేమీ కాదు. సాధారణ కుమారి నుండి శక్తిగా అయ్యారు. మాయను సంహరించే శక్తులు మీరు, భయపడేవారు కాదు. బలహీనులు కాదు, బలశాలులు. చిన్న చిన్న విషయాలకి భయపడటం లేదు కదా? మీ శ్రేష్ఠ ప్రాప్తిని గుర్తు పెట్టుకుంటే చిన్న చిన్న విషయాల్లో భయమనిపించదు. ప్రాప్తిని మర్చిపోతేనే చిన్న విషయం కూడా పెద్దగా అనిపిస్తుంది. ఈ జీవితం స్వరాజ్యాధికారి జీవితం.



# కుమారీలకు లౌకిక చదువు ఎంత వరకు అవసరం!

*కుమారీలందరు డిగ్రీ పూర్తి చేయాలి అని దాదీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన సమయంలో బాప్‌దాదా చెప్పిన సమాధానం -*

సేవ చేసే అభ్యాసం లేకపోతే ఆ డిగ్రీకి కూడా విలువ ఉండదు. డిగ్రీకి విలువ సేవతోనే వస్తుంది. చదువు చదువుకుని దానిని ఉపయోగించకపోతే లాభం ఏమిటి? లౌకికంలో కూడా అంతే కదా - చదువుకోనివారు పిల్లలను సంభాళించుకుని, చదువుకుని కూడా పిల్లలను సంభాళిస్తుంటే ఇద్దరికీ తేడా ఏముంటుంది అంటారు కదా! అదేవిధంగా డిగ్రీ చదువుకుని సేవావేదికపైకి రాకపోతే ఆ డిగ్రీకి విలువేముంటుంది! సేవ ద్వారా డిగ్రీ స్వతహాగానే లభిస్తుంది, ఈ డిగ్రీ ఏమైనా తక్కువా? జగదాంబ సరస్వతికి ఎన్ని డిగ్రీలు లభించాయి? ఇక్కడి ఈ డిగ్రీలను వర్ణించలేరు కూడా; మాస్టర్ జ్ఞాన సాగర్, మాస్టర్ సర్వశక్తివాన్...ఇవన్నీ ఎంత పెద్ద డిగ్రీలు. ఈ డిగ్రీ ద్వారా యమ్.ఎ., బి.ఎ., ఇంజనీర్, డాక్టర్ డిగ్రీలు అన్నీ వచ్చేస్తాయి. ఆ చదువు చదువుకుంటున్నా కానీ మనస్సు జ్ఞానం యొక్క చదువుపై ఉండాలి. చదువు అయిపోయిన తర్వాత మీ లక్ష్యం ఏమిటి? శ్రేష్ఠాత్మ అయ్యి శ్రేష్ఠ కార్యం చేయాలనే కానీ ఉద్యోగం అనే గంపను పెట్టుకోవాలని కాదు కదా. బ్రహ్మాకుమారిగా అవ్వాలను కున్నప్పుడు ఇక ఆ డిగ్రీ దేనికి? చదువుకోవటంఎందుకంటే నిమిత్తమాత్రంగా జనరల్‌నాలెడ్జ్‌తో బుద్ధి విశాలంగా అయ్యేటందుకు మాత్రమే. అందువలన మనస్సు యొక్క సంలగ్నత అంతా దానిపైనే పెట్టకండి. ఒక సంవత్సరం ఈ కోర్సు, మరలా సంవత్సరం ఇంకో కోర్సు... ఇలా చదువుకుంటూ చదువుకుంటూ ఉండగానే అంతిమం దగ్గరకి వచ్చేస్తే ఏమవుతుంది? కనుక ఇంకా చదవాలా లేదా అనేది నిమిత్తమైనవారి నుండి సలహా తీసుకుంటూ ఉండండి. ఎందుకంటే కొందరు ఉంటారు వారు చదువుకోవాలనే ఆసక్తితో తమ వర్తమానాన్ని, భవిష్యత్తుని కూడా వదిలేస్తారు, మోసపోతారు. మీ జీవితాన్ని మీకు మీరే నిర్ణయించుకోవాలి. తల్లితండ్రులు చెప్పటం కాదు. స్వయమే జడ్జిగా అవ్వండి. చదువుకుంటున్న సమయంలో కూడా మీ స్నేహితుల్లో ఎవరు జ్ఞానానికి యోగ్యులో గమనించి వారికి జ్ఞానం చెప్పండి, అక్కడ కూడా సేవ అయిపోతుంది. కుమారీల ందరు ఉపన్యాసం చెప్పటం తప్పక నేర్చుకోవాలి. చదువు చదువుకుంటూ కూడా సేవకి యోగ్యంగా తయారవుతూ ఉండండి. అప్పుడు చదువు అయిపోగానే సేవలో ఉండిపోవచ్చు.



# కుమారీలకు ఉద్యోగం అవసరమా?

కుమారీలంటే కాబోయే టీచర్స్; అలాగైతేనే బ్రహ్మాకుమారీ అని అంటారు. కాబోయే సేవాధారులు కాకపోతే నయాపైసల వెనుక వెళ్ళేవారు. కుమారీలు ఏమి చేస్తారు? ఉద్యోగం అనే గంపను నెత్తినెత్తుకుని నయాపైసల వెనుక వెళ్తారా? కుమారీలను చూసి బాప్‌దాదాకి నవ్వు వస్తుంది - ఉద్యోగం అనే గంపను ఎత్తుకోవడానికి తయారై పోతున్నారు కానీ భగవంతుని ఇంట్లో అంటే సేవాస్థానంలో ఉండే ధైర్యం ఉండటం లేదు. అటువంటి బలహీన కుమారీలు కాదు కదా! ఇప్పుడు చదువుకుంటున్నా కానీ తర్వాత ఉద్యోగం చేయాలనే లక్ష్యమే ఉంటుంది. మీరు ఉద్యోగం చేయాలా లేక విశ్వ సేవ చేయాలా? ఉద్యోగం చేయటమంటే మిమ్మల్ని మీరు పోషించుకోవటం. పిల్లలైతే లేరు కదా పోషించడానికి. కేవలం మీరే విశ్రాంతిగా ఉండడానికి, హాయిగా నడవడానికి ఉద్యోగం చేస్తారు. కానీ విశ్వాత్మలకు బాబా పాలనను అందించాలనే లక్ష్యం పెట్టుకోండి. అనేకాత్మల పాలనకు నిమిత్తమవ్వటం ముందు మిమ్మల్ని మీరు పోషించుకునేవారిగా అవ్వటం గొప్పేమీ కాదు. అనేకాత్మల ఆశీర్వాదాలు పొందడమనేది ఎంత గొప్ప సంపాదన! ఆ సంపాదన 5 వేలు లేదా 5 లక్షలు అయినా కానీ అనేకాత్మల ఆశీర్వాదాలనేవి ఎంత గొప్ప సంపాదన! ఈ సంపాదన అనేక జన్మలకు వెంట వస్తుంది. ఆ 5 లక్షలు ఉంటే ఇంట్లో ఉంటాయి లేదా బ్యాంక్‌లో ఉంటాయి. అందువలన లక్ష్యాన్ని సదా ఉన్నతంగా పెట్టుకోండి, సాధారణంగా కాదు. బేహద్ సేవకి నిమిత్త మయ్యే స్వర్ణిమ అవకాశం సంగమయుగంలో ఈ ఒక్క జన్మలోనే లభిస్తుంది. సత్యయుగంలో కూడా ఇటువంటి అవకాశం దొరకదు. ఉద్యోగం కోసం వార్తాపత్రికలు చూస్తూ ఉంటారు ఏదైనా అవకాశం దొరుకుతుందేమో అని, కానీ ఇక్కడ బాబా స్వయంగా అవకాశం ఇస్తున్నారు; కనుక మీరు యోగ్య కుడిభుజంగా అవ్వండి. సాదారణ బ్రహ్మా కుమారిగా అవ్వటం కూడా కాదు. యోగ్య సేవాధారిగా కాకపోతే సేవ చేయడానికి బదులు సేవ చేయించుకునేవారిగా అవుతారు. యోగ్య సేవాధారిగా అవ్వటం కష్టమేమీ కాదు. యోగ్య సేవాధారిగా కాకపోతేనే ఎలా జరుగుతుందో... నడవగలనో, లేదో... అని భయమేస్తుంది. యోగ్యత లేకపోతేనే భయం అనిపిస్తుంది. యోగ్యమైనవారు నిశ్చింతగా ఉంటారు. స్థూల యోగ్యత అయినా, జ్ఞానం యొక్క యోగ్యత అయినా అది మనిషి విలువను పెంచుతుంది. యోగ్యత లేకపోతే విలువ కూడా ఉండదు. ఈశ్వరీయ సేవా యోగ్యత అనేది అన్నింటికంటే గొప్పది. యోగ్యాత్మను ఏ విషయం ఆపలేదు. యోగ్యాత్మగా అవ్వటం అంటే నాకు ఒక్క శివబాబా అంతే; మరే విషయం లేదు. కుమారీలు ఏమి చేస్తారు? ఉద్యోగం

చేస్తారా? కిరీటం పెట్టుకుంటారా లేక గంపను ఎత్తుకుంటారా? కిరీటం పెట్టుకుంటే గంప పెట్టుకోలేరు. కిరీటం తీసేస్తేనే గంపను పెట్టుకోగలరు. ఇప్పుడు విశ్వసేవా భాద్యత అనే కిరీటం మరియు భవిష్యత్తులో రత్న జడిత కిరీటం. ఇప్పుడు విశ్వసేవ అనే కిరీటం పెట్టుకోండి అప్పుడు విశ్వమంతా మిమ్మల్ని ధన్యాత్మ, మహాన్ ఆత్మగా అంగీకరిస్తారు. ఇంత పెద్ద కిరీటం పెట్టుకునేవారు గంపను ఏమి ఎత్తుకుంటారు? ఏమంటారు మీరు?

లౌకిక ఉద్యోగం ద్వారా వర్తమానంలో జీతం లభిస్తుంది మరియు భవిష్యత్తుకి కూడా కొంచెం నిల్వ చేసి చివర్లో ఇస్తారు కదా అదేవిధంగా సేవ ద్వారా వర్తమానంలోను ప్రాప్తి తయారవుతుంది మరియు భవిష్యత్తుకి కూడా జమ అవుతుంది. డబల్ ప్రాప్తి.

కుమారీలకు ఉద్యోగం చేయవలసిన అవసరం కూడా ఏముంది? లౌకిక తండ్రి దగ్గర ఉన్నా కానీ రెండు రొట్టెలు దొరుకుతాయి, అలౌకిక తండ్రి దగ్గర ఉన్నా కానీ ఏ లోటు ఉండదు. అయినా ఉద్యోగం చేయటం ఎందుకు? సెంటర్లో ఉండడానికి భయమేస్తుందా? మామూలుగా కూడా కుమారీ పుట్టింట్లోనే ఉండిపోదు కదా! మీ లక్ష్యం మీకు పక్కాగా ఉంటే ఎవరూ మిమ్మల్ని కదపలేరు. లక్ష్యం బలహీనంగా ఉంటేనే ఎన్నో సాకులు, ఎన్నో విషయాలు విఘ్నంగా వస్తాయి.

కుమారీలకు సంపాదించవలసిన అవసరం ఉండదు. ఏ కుమారుడు అయినా దాదీ దగ్గరకు వెళ్ళి నేను ఉద్యోగం వదిలేస్తాను అని అంటే వదలమని చెప్తారా? చెప్పరు, చేయమనే అంటారు. అదే కుమారీలకు అయితే అదృష్టం, ఉద్యోగం వదిలేసి వచ్చేయమని అంటారు. చదువుకోవాలని లేదా ఉద్యోగం చేయాలని వారికి తగుల్పాటు ఉంటుందేమో కానీ కుమారీలకు అయితే చాలా అవకాశం ఉంటుంది.

అందరూ శ్రేష్ట కుమారీలేనా? సాధారణ కుమారి నుండి శ్రేష్ట కుమారిగా అయిపోయారు. శ్రేష్ట కుమారీ అంటే సదా శ్రేష్ట కార్యానికి నిమిత్తులు. మేము శ్రేష్ట కార్యానికి నిమిత్తులం అని గుర్తు ఉంటుందా? శ్రేష్ట కార్యం అంటే ఏది? విశ్వ కళ్యాణం. విశ్వ కళ్యాణం చేసే విశ్వకళ్యాణకారి కుమారీలేనా? ఇంట్లో ఉండే కుమారీలా? ఉద్యోగం అనే గంపను నెత్తిన పెట్టుకునే కుమారీలు కాదు కదా; విశ్వకళ్యాణకారి కుమారీలే కదా? సాధారణ కుమారీలు తమ హద్దులోని కులాన్ని ఉద్దరిస్తారు కానీ శ్రేష్ట కుమారీలు విశ్వమనే బేహద్ కులాన్ని ఉద్దరిస్తారు.

## ఒకవేళ ఉద్యోగం చేయవలసిన పరిస్థితి అయితే ఏం చేయాలి?

ఒకవేళ ఏ కుమారికి అయినా ఉద్యోగం చేయవలసిన పరిస్థితి అయితే అలాంటి పరిస్థితుల్లో ఉద్యోగం చేయవద్దు అని బాప్‌దాదా అనరు కానీ ఉద్యోగం చేస్తూ సేవ చేయండి. విదేశీయుల విశేషత ఇదే; విదేశాలలో ఉద్యోగం కూడా చేస్తారు మరియు సేవాకేంద్రాన్ని కూడా సంభాలిస్తారు. అలా డబల్ సేవ చేసే పిల్లలకు బాప్‌దాదా డబల్ శుభాకాంక్షలు ఇస్తారు. పరిస్థితి అలాంటిది అయితే వద్దు అని బాప్‌దాదా కూడా అనరు కానీ సమానత ఉంచుకోండి. ధైర్యం ఉందా? ధైర్యం ఉంటే బాబా నుండి సహాయం లభిస్తుంది. ఒకవేళ ఉద్యోగం చేయవలసిన పరిస్థితి అయితే, తల్లితండ్రులకు సంపాదనకి వేరే మార్గం ఏదీ లేనప్పుడు ఉద్యోగం చేయవలసిన పరిస్థితి అయితే అది అవసరం అయ్యింది. ఒకవేళ అలా చేయవలసి వస్తే మీ వర్తమానం మరియు భవిష్యత్తు రెండింటిని గుర్తు పెట్టుకోండి. ఏది పనికొస్తుంది? ఈ జ్ఞానమనే చదువు **21** జన్మలకు పనికొస్తుంది. అందువలన నిమిత్తమాత్రంగా లౌకికకార్యం చేయవలసి వచ్చినా కానీ మనస్సు యొక్క సంలగ్నత బాబా స్మృతి మరియు సేవపై పెట్టండి.

## ఉద్యోగం చేయాలని లేకపోయినా చేయవలసిన పరిస్థితి అయితే మీకో ఉపాయం !

ఉద్యోగం చేయాలనే కోరిక లేదు కానీ చేయవలసి వస్తుంది అంటున్నారు. అటువంటి పరిస్థితులు ఏమైనా మీకు ఉన్నాయా? అలాంటి పరిస్థితిలో మీరు ఉంటే నెమ్మది నెమ్మదిగా లౌకికంవారిని సంతృప్తి చేసి మిమ్మల్ని మీరు నిర్బంధనులుగా చేసుకోవచ్చు. మీకు మీరు నిర్బంధనులుగా అయ్యే ప్లాన్ ఆలోచించండి. బేహద్ సేవ చేయాలనే లక్ష్యం పెట్టుకోండి, అప్పుడు హద్దులోని బంధనాలు స్వతహాగానే తెగిపోతాయి. లక్ష్యం రెండు వైపులా ఉంటే లౌకికం మరియు అలౌకికం రెండింటిలో సఫలం కాలేరు. లక్ష్యం స్పష్టంగా ఉంటే లౌకికంవైపు నుండి కూడా సహాయం లభిస్తుంది. నిమిత్తమాత్రంగా లౌకికంలో ఉంటూ బుద్ధి అలౌకిక సేవ పట్ల ఉంటే మీ ప్రేమ ఆధారంగా కష్టం కూడా మారిపోతుంది. సంఘటనలో సఫలత పొందడానికి సాధనం – స్వయాన్ని మార్చుకోవాలి. ఇతరులను మార్చాలని ఆలోచించకూడదు.

ఎవరికైతే స్వయాన్ని మలుచుకోవటం తెలుసో వారే సత్యమైన బంగారం. ఎలా ఉండేవాళ్ళం ఎలా అయ్యాం అనేది గుర్తు ఉంచుకోండి. బాబా వారిగా అయ్యారు మహాన్‌గా అయ్యారు ఇప్పుడు అనేకాత్మలను మహాన్‌గా తయారుచేసే సేవ చేయండి.



## మీ నిర్ణయం మీరే తీస్కోండి!

కుమారీలందరూ మీ జీవితాన్ని నిర్ణయించుకున్నారా లేక ఇంకా నిర్ణయించుకోవాలా? మీ జీవితాన్ని నిర్ణయిం చుకోవటంలో ఎంత సమయం తీసుకుంటారో అంత సమయం ప్రాప్తి నుండి వంచితం అయిపోతారు కదా అందువలన నిర్ణయించుకోవటంలో ఎక్కువ సమయం తీసుకోకూడదు. ఆలోచించగానే చేసేయాలి అటువంటి వారే నెంబర్‌వన్ వ్యాపారస్తులు అని అంటారు. ఒక్క సెకండులో నిర్ణయించుకునేవారు బంగారుపతకం పొందుతారు. ఆలోచించి ఆలోచించి నిర్ణయిం చుకునేవారు వెండిపతకం పొందుతారు, ఆలోచించి కూడా నిర్ణయం తీసుకోలేనివారు రాగిపతకం పొందుతారు. మీరందరు బంగారుపతకం తీసుకునేవారే కదా! అయితే అందరూ మీ అదృష్టరేఖను ఈవిధంగా గీసుకున్నారా లేక అప్పుడప్పుడు ధైర్యం చాలటంలేదా? ఏది ఏమైనా కానీ ధైర్యాన్ని వదలకూడదు. సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఎగురుతూ ఉండాలి. కుమారీలు కేవలం కోర్స్ చెప్పే వారిగా అవ్వటం కాదు, జ్ఞానం యొక్క లైట్ మరియు మైట్ సంకల్పం, మాట మరియు కర్మలో ఉండాలి. కుమారీలపై బాప్‌దాదాకి విశేష ప్రేమ ఉంటుంది. ఎందుకంటే తమ జీవితాన్ని నిర్ణయించుకున్నందుకు. నిర్ణయించుకున్నారా లేక ఇంకా లేదా? బాగా ఆలోచించారా? మంచిది. కుమారీలకు వరుడు లభించారు మరియు సెంటర్ అనే ఇల్లు కూడా దొరికింది.

మీ వివేకంతో మీకు మీరు నిర్ణయించుకుని ఈ జీవితాన్ని తయారుచేసుకున్నారు కదా! లేక తల్లితండ్రులు చెప్తే వచ్చారా? మీకు మీరుగా అర్పణ అయ్యారా? అయితే సేవ కోసం ఎక్కడికి పంపితే అక్కడికి వెళ్తారా? పక్కా వ్యాపారస్థులేనా? పక్కా వ్యాపారం అంటే బాబా ఎక్కడ కూర్చోబెడితే, ఏది చేయిస్తే అది చేయడానికి తయారేనా? మీకు మీరు తయారైతే కనుక మిమ్మల్ని ఎవరూ ఆపలేరు. మేకను కట్టేసి కూర్చోబెడ్తారు కానీ సింహాన్ని కట్టలేరు. సింహం అడవిలో స్వేచ్ఛగా తిరుగుతుంది. మరయితే మీరు ఎవరు? సింహాలు అంటే సేవామైదానంలోకి రావాలి.

కుమారీలైన మీ అందరి లక్ష్యం ఏమిటి? సాంగత్య దోషం లేదా సంబంధాల బంధన నుండి ముక్తులవ్వటమే మీ లక్ష్యం కదా. సంబంధ బంధన, ఉద్యోగ బంధన రెండింటి నుండి అతీతంగా ఉండేవారే బాబాకి ప్రియంగా కాగలరు. సాధారణ కుమారీల భవిష్యత్తు మరియు విశేష కుమారీల భవిష్యత్తు రెండూ ఎదురుగా ఉన్నాయి. రెండింటిని చూసి మీకు మీరే నిర్ణయించుకోవచ్చు. ఎలా చెప్తే అలా చేస్తాం అని కాదు; మీకు మీరే న్యాయాధికారియై నిర్ణయం తీస్కోండి. శ్రీమతం అయితే విశ్వకళ్యాణకారిగా అవ్వమని ఉంది. అది సరే; శ్రీమతంతో పాటు మీ మనస్సు యొక్క ఉల్లాసంతో ముందుకి వెళ్ళేవారు సహజంగా ముందుకి వెళ్ళగలరు. ఒకవేళ ఎవరో చెప్పటం వలన లేదా ఇతరులు ఏమనుకుంటారో, నేను ఇలా అవ్వకపోతే అందరూ నన్ను బలహీనురాలిని అని అనుకుంటారేమో అనే సిగ్గుతోనో... ఇలా ఏదొక ఫోర్స్‌తో బలవంతంగా తయారైతే పరీక్షలు దాటటంలో చాలా శ్రమపడవలసి ఉంటుంది. మీకు మీరు ఉత్సాహంగా ముందుకి వస్తే ఎంత పెద్ద పరిస్థితి అయినా మీకు సహజంగానే అనిపిస్తుంది; ఎందుకంటే మీ మనస్సుకి ఇష్టంగా ఉంది కనుక. ఎంత పెద్ద పర్వతమైనా ఎగిరే పక్షి సహజంగా దాటేస్తుంది; నడిచేవారు లేదా ఎక్కేవారు ప్రయాసపడి ఎప్పటికో ఎక్కగలుగుతారు. అలాగే మీకు కూడా మీ మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలే రెక్కలు; ఈ రెక్కలతో ఎగిరేవారికి అన్నీ సహజమే. విశ్వ కళ్యాణకారిగా అవ్వండి అనేది శ్రేష్ట మతం అయినా కానీ మీ జీవిత నిర్ణయం మీకు మీరుగా తీస్కోండి. బాబా అయితే తన నిర్ణయాన్ని చెప్పేశారు, ఇప్పుడు మీకు మీరు నిర్ణయించుకుంటే సఫలులు అవుతారు. తెలివైనవారు ఆలోచించి అర్థం చేసుకుని అడుగు వేస్తారు. ఆలోచిస్తూనే కూడా ఉండిపోకూడదు. ఆలోచించారు, అర్థం చేసుకున్నారు మరియు చేశారు అటువంటి వారినే తెలివైనవారు అని అంటారు. సంగమయుగంలో కుమారిగా అవ్వటం అనేది మీ యొక్క మొదటి భాగ్యం; ఆ భాగ్యం మీకు డ్రామానుసారం లభించింది. ఈ భాగ్యంలో భాగ్యం తయారు చేసుకుంటూ వెళ్ళండి. ఈ భాగ్యాన్ని మీరు ఉపయోగించుకుంటే మిగతా అన్ని భాగ్యాలు పెరుగుతాయి. ఈ భాగ్యాన్ని పోగొట్టుకుంటే సదాకాలికంగా సర్వ భాగ్యాలు పోగొట్టుకుంటారు. మీరు భాగ్యవంతులు ఇప్పుడు సేవాధారులై మరింత భాగ్యాన్ని తయారుచేస్కోండి.



# భయాన్ని, బలహీనతను వదలండి !

అందరికంటే మొదటి అవకాశం కుమారీలకే లభిస్తుంది. ఇంత అవకాశం లభిస్తున్నా కానీ తీసుకోకపోతే ఏమంటారు? కొంతమంది కుమారీలు ఏమంటున్నారో తెలుసా? మేము సహయోగిగా ఉంటాం కానీ సమర్పణ అవ్వము అంటున్నారు. సమర్పణ అవ్వని వారు బాబా సమానంగా ఎలా అవుతారు? బ్రహ్మాబాబా ఏమి చేశారు? అన్నింటినీ సమర్పణ చేశారు కదా! సమర్పణ చేశారా లేక కేవలం సహయోగిగానే ఉన్నారా? జంగదాంబ ఏమి చేశారు? ఆమె కూడా కన్యగానే ఉన్నారు కదా! అయితే తల్లిని తండ్రిని అనుసరించాలా లేక అక్కయ్యలను అను సరించాలా? ఇప్పుడు ఏమి చేస్తారు? భయం అనేది కేవలం మీ బలహీనత వల్లే వస్తుంది. బంగారుపతకం తీసుకుంటారా లేక వెండిపతకంతోనే సరా? బలహీనతలను చూడకండి. బలహీనతలు చూస్తే భయపడతారు. అందువలన స్వయం మానసికంగా బలహీనం అవ్వ కూడదు. మాకు కూడా అలా జరుగుతుందేమో అని భయపడకూడదు. ఎవరైనా లోతైన గుంటలో పడిపోతే వారిని చూసి మీరు కూడా పడిపోతారా లేక వారిని రక్షించే ప్రయత్నం చేస్తారా? అందువలన ఎప్పుడూ కూడా ఇతరుల బలహీనతను చూసి స్వయం మానసికంగా బలహీనం అవ్వకూడదు. ఏ ఆకర్షణ కారణంగా క్రిందకి రాకూడదు. పక్షులను వేటాడేటందుకు గింజలను జల్లుతారు కదా, మాయ కూడా అలాగే చేస్తుంది. ఆ ఆకర్షణ కారణంగా క్రిందకి వచ్చారంటే వలలో చిక్కుకుపోతారు. సదా ఎగిరేకళలో ఎగురుతూ ఉంటే రక్షణగా ఉంటారు. బలహీన విషయాలు ఆలోచించటం అంటే వెనుదిరిగి చూడటం, అలా వెనక్కి చూశారంటే మాయా రావణుడు వచ్చేస్తాడు.

కుమారీలందరు విశేష సంకల్పం తీసుకున్నారా? విశేష సంకల్పం ద్వారా విశేషాత్మ అయ్యారా? ఏ విశేష సంకల్పం తీసుకున్నారు? సదా మహావీరిణి అయ్యి విజయీగానే ఉంటాం అనే సంకల్పం తీసుకున్నారు కదా! మహావీరిణి అనగా సంకల్పం చేయగానే స్వరూపంగా తయారైపోవాలి. చేస్తాం, చూస్తాం, ప్రయత్నిస్తాం.... ఇలా స్తాం, స్తాం అనేవారిగా కాకూడదు. తీసుకున్న సంకల్పంలో ధృడంగా ఉండాలి అప్పుడు విజయీ జెండా ఎగురుతుంది. ఇంతమంది ధృడసంకల్పం తీసుకుని మీ మీ స్థానాలకు వెళ్తే అప్పుడు జయ జయకారాలు వస్తాయి. సంకల్పం ఉంటే అన్నీ సహజం అయిపోతాము. కానీ సంకల్పం అనే బీజానికి అప్పుడప్పుడు నీరు పోస్తూ ఉండాలి. ఎప్పుడూ కూడా బలహీన సంకల్పం చేయకూడదు. ముందుకి వెళ్తాం, విజయీ అవుతాం ఇదే ధృడ సంకల్పంతో వెళ్ళాలి.

బాప్‌దాదా సదా కుమారీల మహిమ చేస్తుంటారు ఎందుకంటే సాధారణ కుమారీ నుండి విశ్వసేవాధారి కుమారీగా అయ్యారు కదా! ఇంట్లో నాలుగు గోడల మధ్య ఉండేవారు ఎక్కడ మరియు విశ్వసేవాధారిగా అయిన మీరు ఎక్కడ? కుమారీలు మిమ్మల్ని మీరు అంతటి యోగ్యులుగా భావిస్తున్నారా? లేక ఉద్యోగం చేయాలా? ఉద్యోగం చేయవలసిన అవసరం ఉన్నవారు కాకుండా అవసరం లేనివారు కూడా ఇంట్లో ఎందుకు ఉంటున్నారు? సేవామైదానంలోకి ఎందుకు రారు? ఇల్లే బావుంది అని అనిపిస్తుందా? చిన్న ఇల్లు... తల్లితండ్రులు... ఏ గొడవా లేదు... కనుక అదే బావుందా? సెంటర్లో ఎలా ఉంటుందో ఏంటో, ఉండగలమో, లేదో అందువలన నాలుగు గోడల మధ్య ఉంటేనే బావుంది అని అనుకుం టున్నారా? అన్ని యుగాల్లోకెల్లా సంగమ యుగంలో కుమారీలపై విశేషంగా పరమాత్మ కృప ఉంటుంది. ఒకవేళ సంగమయుగంలో పరమాత్మ కృపకు అధికారిగా కాకపోతే కల్పమంతటిలో కాలేరు. అందువలన కుమారీలు పరమాత్మ వరదానాన్ని, కృపను ఎప్పుడూ వదులు కోకూడదు. వాటిని తీసుకోవాలి అర్థమైందా కుమారీలు! భయపడకండి. ఏమో ఎలా ఉంటుందో అని కుమారీలు భయపడుతున్నట్లు సమాచారం అందింది. కానీ అన్ని సేవాకేంద్రాలు ఒకేలా ఉండవు. ఒకవేళ ఏ విషయంలోనైనా ఇబ్బంది ఉంటే పెద్ద అక్కయ్యలకు చెప్పవచ్చు. దానికేమీ నిషేధం లేదు. ఒకవేళ ఆ టీచరు ఒప్పుకోకపోతే ఎక్కడి నుండి అయినా మధువనానికి ఉత్తరం వ్రాయండి అని బాప్‌దాదా మీకు అవకాశం ఇస్తున్నారు. కానీ ఏమవుతుందంటే ఉత్తరం వ్రాయమంటే పెద్ద పెద్ద ఉత్తరాలు వ్రాస్తున్నారు. అంత పెద్ద ఉత్తరం అయితే చదివేవారు కూడా ప్రక్కన పెట్టేస్తారు. అది పెద్దవారి వరకు కూడా వెళ్ళదు. అందువలన పెద్దగా వ్రాయకండి, క్లుప్తంగా వ్రాయండి. దాని గురించి ఇంకా వివరాలు కావాలంటే వారే మిమ్మల్ని పిలుస్తారు. కనుక అలాంటి అయదార్థ విషయాలు ఏమైనా జరుగుతుంటే పెద్దవారికి చెప్పండి కానీ భయపడకండి. భయపడి పరమాత్మ కృప యొక్క భాగ్యాన్ని పోగొట్టుకోకండి. మీరు గొడవ చేయకండి, ఇతరులతో గొడవ పడకండి. మీ భాగ్యం మంచిది. కుమారీలు ధైర్యం పెట్టుకోకపోతే సేవాకేంద్రాలు కూడా తెరవబడవు.

ఏది ఏమైనా కానీ బాబావారిగా అయ్యారు కనుక ఇక బాబావారిగానే ఉండాలి. కొంచెం బలహీనంగా ఉన్నవారిని మాయ తినేస్తుంది. ఎంత పక్కాగా ఉంటారో అంత సంతోషాన్ని, సర్వ ప్రాప్తులను అనుభవం చేసుకుంటారు. మహానాత్మ మాయకు వంగదు. భయం లేదు కదా? బలహీనులు కాదు కదా? బాబా తోడు ఉంటే భయమనే మాటే లేదు. కుమారి జీవితంలోనే రక్షింప బడ్డారు, అదృష్టవంతులు. తప్పు మార్గంలో వెళ్ళి వెనక్కి రావలసిన


పని లేదు. అలా చేస్తే సమయం వ్యర్థం కదా, మీ సమయం మరియు శక్తి అన్నీ రక్షించబడ్డాయి. ఎంత లాభమో చూడండి. ఎవరో బలహీనత కారణంగా మీరు శ్రేష్ట సేవ నుండి వంచితం కాకూడదు.

## బంధనను వదిలించుకోండి ఇలా !

మీరు శివశక్తులు, మిమ్మల్ని ఎవరూ బంధనలో బంధించలేరు. మేకలను అయితే కట్టేయగలరు కానీ శక్తులను కాదు. శక్తులు సింహంపై స్వారీ చేస్తుంటారు, సింహం స్వేచ్ఛగా ఉంటుంది, బందించబడి ఉండదు.

ఒకే బలం, ఒకే నమ్మకం ఉంటే ధైర్యవంతులైన పిల్లలకు బాబా సహాయం చేస్తారు. ఎంత కఠిన బంధన ఉన్నా కానీ ధైర్యం ఆధారంగా కఠిన బంధన కూడా తొలగిపోతుంది. జైలు తాళాలు కూడా వాటంతట అవే తెరుచుకున్నట్లు కృష్ణుడి గురించి చెప్తారు కదా; మీ బంధనాలు కూడా అలా వదిలిపోతాయి కానీ మీరు ఆవిధంగా అవ్వండి. ఏ కొంచెమైనా బంధన ఉంటే యోగాగ్నితో భస్మం చేస్కోండి. భస్మమైపోతే నామరూపాలు ఉండవు. కేవలం త్రెంచుకుంటే మరలా ముడిపడే అవకాశం ఉంటుంది అందువలన త్రెంచటం కాదు, భస్మం చేసేయండి అప్పుడు సదాకాలికంగా బంధన్ముక్తులు అయిపోతారు. సదా ఉత్సాహ ఉల్లాసాల్లో ఉండేవారు ప్రతి విషయంలో నెంబరువన్‌గా ఉంటారు. స్మృతిలో, జ్ఞానంలో, ధారణలో అన్నింటిలో నెంబర్‌వన్, నెంబర్‌వన్ అయిన వారు ఇంట్లో ఉంటారా? పంజరంలోని చిలుకలా? చదువు అనే పంజరం ఉందా? తల్లితండ్రులనే పంజరం ఉందా? పంజరంలో ఉండేవారు నెంబర్‌వన్ ఎలా అవుతారు? శక్తిశాలి ఆత్మలను ఎవరూ ఏమీ చేయలేరు. అగ్ని తీవ్రంగా వెలుగుతూ ఉందనుకోండి ఆ దరిదాపుల్లోకి ఎవరూ వెళ్ళలేరు కదా అదేవిధంగా మీరు కూడా యోగాగ్నిని ఎలా వెలిగించుకోవాలంటే బంధన వేసేవారు ఎవరూ మీ ఎదురుగా రాలేకుండా ఉండాలి. జంతువులను తరమడానికి మంటని వెలిగిస్తారు కదా అలా మీ సంలగ్నత అనే అగ్నిని తీవ్రం చేయండి. ఇప్పటి వరకు బంధన ఉంది అంటే మీకు సంలగ్నత ఉంది కానీ అది అగ్నిలా లేదు అని అర్థం. సంలగ్నత ఉంది కనుకనే ఇక్కడికి వచ్చారు కానీ అది అగ్నిగా అయితే నిర్బంధన అయిపోతారు. ఇంతమందీ బాబాకి సహయోగులుగా అయిపోతే అందరూ ఓహో ఓహో అంటారు.

కుమారీలు స్వయానికి స్వయమే మిత్రులై నిర్బంధనులుగా అవ్వటంలో మొదటి నెంబరు తీస్కోవాలి. మనస్సు యొక్క బంధన ఉండకూడదు మరియు సంబంధాల యొక్క బంధన ఉండకూడదు; డబల్ బంధన్ముక్తులుగా ఉండాలి.



## మాయతో జాగ్రత్త!

పూజ్యాత్మను నేను అనే స్మృతి ఉండటం ద్వారా ఇతర కుమారీల వలె ఇతరుల వైపుకి దృష్టి వెళ్ళదు. ఈ విషయంలో స్వయానికి స్వయం జాగ్రత్తగా ఉండాలి. మిమ్మల్ని మీరు సాధారణంగా బావించకూడదు. నేను బ్రహ్మకుమారీగా  అయిపోయాను  అని  నిర్లక్ష్యంగా ఉండకూడదు. మీరు శ్రేష్టాత్మ, పూజ్యాత్మ, శక్తి రూప ఆత్మ... శక్తి మీద ఎవరి దృష్టి పడదు. ఒకవేళ అలాపడితే వాళ్ళు కాళ్ళ కింద గేదెగా అయిపోయినట్లు చెప్తారు కదా! గేదె ఎలాగైతే నల్లగా ఉంటుందో అలాగే ఆత్మ నల్లగా అయిపోయిన దానికి గుర్తుగా గేదెను చూపిస్తారు. ఎవరి దృష్టి మీ మీద పడకూడదనే దాదీ, దీదీలకు కూడా మీ గురించి భయంగా ఉంటుంది.  అందువలన ఎప్పుడూ ఎవరికీ ప్రభావితం కాకూడదు; అటువంటి పక్కా కుమారీలే కదా! ఈ సేవాధారి మంచివారు; వీరు బాగా సహయోగం ఇస్తున్నారు ఇలా అనకండి. వారి ద్వారా బాబా చేయిస్తున్నారు. అలాగే నేను ఇంత సేవ చేస్తున్నాను అని కూడా అనకూడదు. మీ ద్వారా కూడా చేయించేది బాబా. అందువలన స్వయం బలహీనం అవ్వకండి మరియు ఇతరులకు కూడా బలహీనం అయ్యే అవకాశం ఇవ్వకండి. ఈ విషయంలో కుమారీల బలహీనత కుమారీలది; కుమారుల బలహీనత కుమారులది. అన్నయ్యలలో కూడా కొందరు చాలా తెలివిగా ఉంటారు. తినడానికి లేదా ధరించడానికి మంచి మంచి వస్తువులు మీ కోసం తెస్తూ ఉంటారు – అది కూడా మాయ. ఆ సమయంలో వారు మాయకి వశమై ఉంటారు. కానీ మీరు మాయని పరిశీలించేవారు కదా! ఆ వస్తువుని వస్తువుగా కాదు, పాము అని అనుకోండి. పాము తప్పక కాటేస్తుంది కదా! ఇంత కఠిన దృష్టి ఉన్నప్పుడే రక్షణగా ఉండగలరు. లేకపోతే కనుక మాయ ఎవరిలోనైనా ప్రవేశించి మిమ్మల్ని తనవారిగా చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

ఆదిలో చిన్న చిన్న కుమారీలకు బాబా చెప్పేవారు – ఇన్ని నీళ్ళు త్రాగాలి లేదా ఇన్ని మిరపకాయలు తినాలి భయపడకూడదు అనేవారు. అదేవిధంగా మాయ కూడా అనేక రూపాలలో వస్తుంది కానీ మాయను పరిశీలించేవారు సదా విజయీగా ఉంటారు. కుమారీలు

ఈ విషయంలో శక్తిరూపంగా అయితే ఓహో ఓహో అని అందరూ చప్పట్లు కొడతారు. ఇలా అంగదుని వలె ఉండాలి. సమయానికి ఇవన్నీ తెలుసుకోవటం కూడా మీ అదృష్టానికి గుర్తు. సమయానికి ఫలమిచ్చే చెట్టుకి విలువ ఉంటుంది.

ప్రపంచంలో ఉన్నదేమిటి? చింత మరియు దు:ఖం తప్ప మరేదీ లేదు. అందువలన మీరు బాబాతో పక్కాగా వ్యాపారం చేయాలి. ఆకర్షితం చేసే వ్యక్తి ఎవరైనా ఎదురుగా వచ్చినా కానీ ఆకర్షితం కాకూడదు. సంకల్పం లేదా స్వప్నంలో కూడా గడిచిపోయిన విషయాలు గుర్తు రాకూడదు. ఆలోచించకూడదు.

సదా ఆత్మిక స్మృతిలో ఉండే ఆత్మిక కుమారీలేనా? దేహాభిమానంతో ఉండే కుమారీలు చాలామంది ఉంటారు కానీ మీరు ఆత్మిక కుమారీలు; అంటే సదా ఆత్మ స్మృతిలోనే ఉండేవారు. ఎప్పుడూ దేహాభిమానంలోకి వచ్చేవారు కాదు కదా; దేహాభిమానంలోకి రావటం అంటే మాయవైపుకి పడిపోవటం; ఆత్మిక స్మృతిలో ఉండటం అంటే బాబాకి సమీపంగా రావటం. మీరు పడిపోయేవారు కాదు, బాబాతో కలిసి ఉండేవారు. బాబాతో పాటు ఎవరు ఉంటారు? ఆత్మిక కుమారీలే బాబాతో పాటు ఉండగలరు. బాబా ఉన్నతోన్నతులు, ఎప్పుడూ దేహాభిమానంలోకి రారు అదేవిధంగా మీరు కూడా దేహాభిమానంలోకి రాకూడదు. ఎవరికైతే బాబాపై ప్రేమ ఉంటుందో వారు రోజూ ప్రేమతో బాబాని జ్ఞాపకం చేస్తారు. ప్రేమతో జ్ఞాన మురళీ చదువుకుంటారు. ప్రేమతో చేసిన పనికే సఫలత లభిస్తుంది. ప్రేమతో మరియు మనస్ఫూర్వకంగా జ్ఞానంలో నడిచేవారు సదా నడుస్తారు. మాయ అంటే ఏమిటో, బాబా అంటే ఏమిటో ఒకసారి మీరు అనుభవం చేసుకున్నారు ఇక అనుభవీ అయినవారు ఎప్పుడూ మోసపోరు. మాయ రకరకాల రూపాల్లో వస్తుంది. దుస్తుల రూపంలో, తల్లితండ్రులపై మోహం రూపంలో, సినిమా రూపంలో, అటు ఇటు తిరగాలనే రూపంలో... రకరకాలుగా వస్తుంది. ఈ కుమారీలు నావారు అవ్వాలని మాయ అంటుంది, కాదు నావారు అవ్వాలని బాబా అంటున్నారు. ఏమి చేస్తారు? మాయను తరిమే తెలివి ఉందా? భయపడే బలహీనులు కాదు కదా? ఇతర స్నేహితుల సాంగత్యంతో సినిమాకి వెళ్ళిపోరు కదా! ఇతరుల సాంగత్యం యొక్క రంగులోకి ఎప్పుడూ రాకూడదు. సదా శక్తిశాలిగా, అమరంగా, అవినాశిగా ఉండాలి. మీ జీవితాన్ని శ్రేష్టంగా చేస్కోవాలి.

కుమారీలు బాబావారిగా అవ్వటం అంటే మీ అదృష్ట సితార మెరవటం. బాబావారిగా అయిన తర్వాత ఎక్కడికి సంకల్పం కూడా వెళ్ళనంత పక్కాయేనా మీరు? సాంగత్యాన్ని బట్టి రంగు ఉంటుంది అందువలన చదువు మరియు సేవ రెండింటి సాంగత్యం అవసరం. ధైర్యం

ఉంటే బాబా సహాయం చేస్తారు; ధైర్యం తక్కువైతే సహాయం కూడా తక్కువగా ఉంటుంది. బాబాకి పక్కా స్నేహితులే కదా; మారిపోయే బలహీనులు కాదు కదా; బాబాకి అయితే పిల్లలపై పూర్తి నమ్మకం ఉంది. బాబా మీకు ఎంత సత్యమైన స్నేహితుడు అంటే మీరు ఏమి చేసినా కానీ తనవరకే ఉంచుకుంటారు. ప్రపంచమంతటిలో మిమ్మల్ని బాగా ఆకర్షించేవారు బాబా ఒక్కరే అని అనుభవం అవుతుందా! ఇంకెవరు కనిపించటం లేదు కదా! ఏ వస్తువు కూడా ఆకర్షించటం లేదు కదా! టి.వి. ఆకర్షించటం లేదు కదా! ఆ సినిమా చూస్తే ఈ సినిమా సమాప్తం. కుమారి జీవితంలో మీరు శ్రేష్ట జీవితాన్ని తయారు చేసుకున్నారు ఇది చాలా గొప్ప భాగ్యం. గృహస్థ జీవితంలో ఉన్న జంజాటం పైకి కనిపించదు కానీ అది చాలా బంధన; పైపైకి చూస్తే వారు చాలా సంతోషంలో ఉన్నట్లు అనిపిస్తుంది కానీ ఆంతరంగికంగా అది చాలా బంధన. అటువంటి బంధన నుండి కుమారీలు రక్షించబడ్డారు. అందువలన సంతోషంతో బాగా నాట్యమాడండి. ఈ కుమారీలందరు రక్షించబడ్డారు అని బాప్‌దాదాకి అయితే చాలా ఆనందంగా ఉంటుంది.

మిమ్మల్ని మీరు అడగండి – నేను స్వతంత్రంగా ఉన్నానా లేక పరతంత్రంగా ఉన్నానా? పరతంత్రం యొక్క బంధన అంటే మీ మనస్సు యొక్క బలహీన సంకల్పాల జాలమే. అలా రచించుకున్న జాలంలో స్వయాన్ని పరతంత్రులుగా చేసుకోవటం లేదు కదా? ప్రశ్నల జాలం అనగా వల. సంకల్పాల వల ప్రశ్నలతోనే కూడి ఉంటుంది కదా! ఎలాంటి ప్రశ్నలు మనస్సులో వస్తాయో అనుభవీలే కదా? ఏమవుతుందో, ఎలా అవుతుందో, ఇలా అవ్వదు కదా, అలా అవ్వదు కదా....ఇవే వల. సంగమయుగి బ్రాహ్మణులకు ఒకే సమర్థ సంకల్పం ఉండాలి – ఏది జరుగుతుందో అది కళ్యాణకారి. ఏది జరుగుతుందో అది శ్రేష్టంగా మరియు మంచే జరుగుతుంది. ఈ సమర్థ సంకల్పమే ఈ వలను సమాప్తి చేసేది. చెడు రోజులు, అకళ్యాణకారి రోజులు సమాప్తి అయిపోయాయి. సంగమ యుగం యొక్క ప్రతిరోజూ పండుగే, చెడ్డ రోజు అనేదే లేదు. కనుక ఈ సమర్థ సంకల్పంతో వ్యర్థ సంకల్పాల వలను సమాప్తి చేయండి.

కుమారీలందరూ స్కాలర్‌షిప్ తీసుకుంటారు కదా! స్కాలర్‌షిప్ తీసుకోవటం అంటే విజయీ మాలలోకి రావటం. ఇంత పాలన మీకు లభిస్తుంది కనుక దీని లాభాన్ని మీరు చూపిస్తారు కదా! లభించే ఈ పాలనకు బదులు ఇవ్వటం అంటే మీరు బాబా సమానంగా అవ్వటం. అప్పుడప్పుడు లౌకిక జీవితంలో ఆహార విహారాలు గుర్తు రావటం లేదు కదా. ఇతరులను చూసి మేము కూడా కొంచెం రుచి చూడాలని అనిపించటం లేదు కదా. ఆ

జీవితం పడిపోయే జీవితం; ఈ జీవితం ఎక్కే జీవితం. పరస్పరం సంస్కారాలు కలుపుకోవటంలో కూడా పాస్ కదా, ఏ గొడవలు లేవు కదా! దృష్టి, వృత్తి ఎక్కడా లేవు కదా. ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు ఈ విషయంలో కుమారీలు విశేషంగా సర్టిఫికెట్ తీసుకోవాలి. బాల బ్రహ్మచారిణి అని పేరు ఎలాగైతే ఉందో అలా సంకల్పంలో కూడా పవిత్రంగా ఉండాలి; అప్పుడు మీరు కుడిభుజాలు. ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనుకునే శివశక్తులేనా మీరు? ఇదే గుర్తు ఉంచుకోండి అప్పుడు మాయ ఏ రకంగాను యుద్ధం చేయలేదు. కుమారీలు సమయానికి రక్షించబడ్డారు అని బాప్‌దాదాకి సంతోషంగా ఉంటుంది. తప్పుడు మెట్లు ఎక్కలేదు కనుక ఇక దిగవలసిన పని కూడా లేదు. కుటుంబంలో ఉండేవారిని కూడా బ్రహ్మాకుమారి లేదా బ్రహ్మాకుమార్ అని అంటారే కానీ బ్రహ్మ అదర్ కుమార్, బ్రహ్మ అదర్ కుమారి అని అయితే అనరు కదా! అంటే వారు కూడా తిరిగి కుమారి, కుమారులుగా అవ్వవలసి వచ్చింది కదా; అలా వాళ్ళు మెట్లు దిగారు కానీ మీరయితే దిగవలసిన పనే లేదు.

## వివాహ పద్ధతి తయారైంది ఎలా?

**వివాహం మూడు రకాలుగా జరుగుతుంది, 1. బ్రాహ్మణుల ద్వారా 2. కోర్టు ద్వారా 3. ఆలయాల్లో లేదా గురువుల ద్వారా. ఈ పద్ధతులన్నీ ఇక్కడి నుండే తయారైనవి. మధువనం అనే మందిరంలో బ్రాహ్మణాత్మలందరి మధ్య ఆత్మ పరమాత్మల లగ్నం జరుగుతుంది; ఆ సమయంలో నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరూ లేరు అని ప్రతిజ్ఞ చేస్తున్నారు, ప్రతిజ్ఞలు కోర్టులోనే చేస్తారు కదా అంటే ఇది కోర్టు కూడా అయ్యింది. కనుక ఈ మూడు పద్ధతులు సంగమయుగంలో ఈవిధంగా అలౌకిక రూపంలో జరుగుతాయి. దీనికి స్మృతిచిహ్నమే స్థూలంలో జరుగుతుంది.**



# మీరు ఎవరెడీయేనా !

కుమారీలైన మీరందరు మిమ్మల్ని మీరు విశేషాత్మలుగా భావిస్తున్నారా? ఎప్పుడు ఎక్కడికి వెళ్ళమని ఆజ్ఞ లభిస్తే అక్కడ హాజరైపోవాలి. ఇటువంటి నిర్విఘ్న సేవాధారులే కదా! సేవ చేయటం అంటే ప్రత్యక్షఫలం తినటం. ఫలాలు తినటం ద్వారా శక్తి ఎలాగైతే వస్తుందో అదేవిధంగా ఈ ప్రత్యక్షఫలం తినటం ద్వారా ఆత్మ శక్తిశాలిగా అవుతుంది. స్వయాన్ని మార్చుకోవాలనే బావన ఉన్నవారు అన్ని విషయాలలో విజయీగా ఉంటారు. ఇతరులు మారాలి అని చూసేవారు మోసపోతారు.

బేహద్ సేవ చేయడానికి తయారేనా? ఎక్కడికి పంపినా కానీ వెళ్ళేటందుకు తయారేనా? రెండు, మూడు నెలలు సమయం తీసి అలా వెళ్ళి చూడండి, ట్రైల్ వేసి చూడండి. ఒక్క అడుగు వేస్తే పది అడుగులు ముందుకి వెళ్ళగలరు. రెండు, మూడు నెలలు అలా వెళ్ళి అనుభవం చేసుకుని చూడండి. సంగమయుగం ముందుకి వెళ్ళే సమయం. బ్రహ్మాకుమారీగా అయిపోయారు, జ్ఞాన స్వరూపంగా అయిపోయారు ఇలా అయ్యి చాలా సమయం అయ్యింది ఇప్పుడు ఇంకా ముందుకి వెళ్ళండి. కొన్ని అడుగులు ముందుకి వేయండి అక్కడే ఆగిపోకండి. బలహీనమైనవారిని చూడకండి. శక్తులను చూడండి, మేకలను ఎందుకు చూస్తారు? మేకలను చూస్తే ఏమో అలా జరుగుతుందేమో అని మీకు భయమేస్తుంది. అందువలన వారిని చూడకండి. శక్తులను చూస్తే మీకు కూడా శక్తి వస్తుంది.

ఇంతమంది కుమారీలు తయారైపోతే ఎన్ని సెంటర్స్ తెరవవచ్చు! ఎక్కడికి పంపితే అక్కడికి వెళ్తారు కదా, ఎక్కడ కూర్చోబెడితే అక్కడ కూర్చుంటారు కదా! ఎవరైనా తమ సాంగత్యం యొక్క రంగు మీపై వేయాలని చూస్తుంటే మీరు మీ సాంగత్యం యొక్క రంగుని వారిపై వేయండి. తల్లితండ్రులు బంధించేవారైనా కానీ మీరు బంధనలో బంధించబడకూడదు. సదా నిర్బంధనులు, సదా భాగ్యవంతులు. కుమారి జీవితం పూజ్య జీవితం. సంఘటనలో సఫలత పొందడానికి సాధనం – స్వయాన్ని మార్చుకోవాలి. ఇతరులను మార్చాలని ఆలోచించకూడదు. ఎవరికైతే స్వయాన్ని మలుచుకోవటం తెలుసో వారే సత్యమైన బంగారం. ఎలా ఉండేవాళ్ళం ఎలా అయ్యాం అనేది గుర్తు ఉంచుకోండి. బాబా వారిగా అయ్యారు మహాన్‌గా అయ్యారు ఇప్పుడు అనేకాత్మలను మహాన్‌గా తయారుచేసే సేవ చేయండి.

# అద్భుతం చేయండి !

కుమారీలు ఏమి చేయాలి? అద్భుతం చేయాలి? ఏ అద్భుతం? ఒక సంవత్సరంలో ఒకొక్క కుమారీ మీ సమానంగా మరో ఒక కుమారీని తయారుచేయాలి.

బాప్‌దాదా ఏ కుమారిని చూసినా కానీ ఈ కుమారి అద్భుతం చేసే కుమారి అనే భావనతో చూస్తారు. ఆ కుమారి ఏమి చేసినా కానీ ప్రతి కుమారిపై బాప్‌దాదాకి మాత్రం ఇటువంటి శుభ భావన, శుభ కామన ఉంటుంది. కుమారీలు చాలా బంధనాల నుండి ముక్తులు.

కుమారీ అంటే అద్భుతం చేసేవారు. సాధారణ కుమారీలు కాదు మీరు, అలౌకిక కుమారీలు. ఈ లోకం యొక్క లౌకిక కుమారీలకు మరియు మీకు రాత్రి, పగలుకి ఉన్నంత తేడా ఉంటుంది. లౌకిక కుమారీలు అయితే వారు దేహాభిమానంలో ఉంటూ ఇతరులను కూడా దేహాభిమానంలోకి పడేస్తారు కానీ మీరు దేహీఅభిమాని అయ్యి మీరు ఎగురుతారు మరియు ఇతరులను కూడా ఎగిరింపచేస్తారు. కేవలం ఒక్క బాబాతోనే సర్వసంబంధాలు జోడించే నిశ్చయబుద్ధి విజయీ రత్నాలు సదా కీర్తించ బడతారు మరియు పూజించబడతారు. సదా మీ యొక్క ప్రతి కర్మ ద్వారా బాబాని ప్రత్యక్షం చేస్తారా! ప్రతి కర్మ ద్వారా బాబా కనిపించాలి. ఏ మాట మాట్లాడినా ఆ మాటలో బాబా కనిపించాలి. ప్రపంచంలో కూడా కొందరు చాలా బాగా మాట్లాడేవారు ఉంటారు; వారిని చూసి వీరికి ఇలా నేర్పించినవారు ఎవరు అని అందరూ అడుగుతారు. వారివైపుకి అందరి దృష్టి వెళ్తుంది. అలాగే మీ ప్రతి కర్మ ద్వారా బాబా ప్రత్యక్షమవ్వాలి. మీ చరిత్ర ద్వారా బాబా చిత్రాన్ని చూపాలి. ప్రపంచంలోనివారు అంటారు – ఒకొక్క కుమారి వెళ్ళి అత్తారింటిని ఉద్ధరిస్తుంది అని కానీ బాబా అంటున్నారు ఒకొక్క కుమారి సేవాకేంద్రానికి వెళ్ళి అనేకాత్మలను ఉద్ధరిస్తుంది అని. లౌకిక తల్లితండ్రులు మిమ్మల్ని ఏదో ఇంటివారిగా చేస్తారు, దాని ద్వారా పడిపోయే కళలోకి వెళ్ళిపోతారు కానీ అలౌకిక తల్లి, పారలౌకిక తండ్రి మీకు సేవాకేంద్రాన్ని ఇస్తున్నారు, దీని ద్వారా స్వ ఉన్నతి మరియు ఇతరాత్మల ఉన్నతి కూడా జరుగుతుంది. అటువంటి కుమారీలనే పూజ్య కుమారీలు అని అంటారు. కుమారి అనే మాటయే పవిత్రతకు సూచకం. కుమారి అంటే రెండు కుటుంబాలను ఉద్ధరించేది అంటారు. మీకయితే రెండు కుటుంబాలు లేవు, ఒకే కుటుంబం. అక్కడక్కడ మహిళా సంఘాలు ఉంటాయి కదా, అలాగే మీరు ఎక్కడ ఉంటున్నారో అక్కడ కష్టాల్లో ఉన్న మహిళలను పరివర్తన చేయండి. మీరు కూడా అలాంటి గ్రూపుగా తయారు కావాలి.

## చిన్న వయస్సు గల కుమారీల కోసం...

కుమారీలను ఎందుకు పూజిస్తారు? పవిత్రాత్మలు కనుక. పవిత్రాత్మలు అయిన మీరందరు పవిత్ర స్మృతితో ఇతరులను పవిత్రంగా తయారుచేసే సేవలో ఉంటున్నారు కదా! చిన్న వారు అయినా, పెద్దవారు అయినా అందరూ బాబా పరిచయాన్ని అయితే ఇవ్వగలరు కదా! చిన్నవారు కూడా చాలా బాగా ఉపన్యసిస్తారు. అందరిలోకెల్లా చిన్న కుమారీకి చాలా పెద్ద వేదికపై ఉపన్యాసం చెప్పమని బాప్‌దాదా చెప్తే చెప్పడానికి తయారేనా? సంకోచించరు కదా! భయం అనిపించదు కదా! సదా స్వయాన్ని సర్వాత్మలకు కళ్యాణం చేసే విశ్వ కళ్యాణకారి ఆత్మగా భావించండి. సాధారణ కుమారీలు కాదు మీరు, శ్రేష్ట కుమారీలు అంటే శ్రేష్ట కార్యం చేసే వారు. అన్నింటికంటే శ్రేష్టకార్యం ఏదంటే ఇతరులకు బాబా పరిచయాన్నిచ్చి వారిని బాబా వారిగా తయారు చేయటం. కనుక సదా నేను భాగ్యశాలి ఆత్మను అనే సంతోషంలో ఉండండి. ఈ సంతోషం మాయమైతేనే ఒకొక్కసారి ఏడుస్తారు మరియు ఒకొక్కసారి అల్లరి చేస్తారు. పరస్పరంలో కూడా సదా ప్రేమగా ఉండండి మరియు లౌకిక తల్లితండ్రుల మాటపై కూడా ఆజ్ఞాకారిగా ఉండండి మరియు పారలౌకిక తండ్రి యొక్క స్మృతిలో ఉండండి అప్పుడే శ్రేష్ట కుమారీలుగా కాగలరు. బాప్‌దాదా విశ్వపరివర్తనా కార్యాన్ని పిల్లలకు ఇచ్చారు. విశ్వ పరివర్తనకు ముందు స్వ పరివర్తన చేస్కోండి. గత జీవితం నుండి పూర్తిగా మారిపోయి నేను శ్రేష్టాత్మను, పవిత్రాత్మను, మహానాత్మను, భాగ్యవాన్ ఆత్మను అనే స్మృతిలో ఉండండి. స్కూల్ లేదా కాలేజికి వెళ్ళినప్పుడు ఈ స్మృతి మర్చిపోవటం లేదు కదా, అక్కడి సాంగత్యం యొక్క రంగు అంటటం లేదు కదా. ఆహారపానీయాల విషయంలో అక్కడక్కడ ఆకర్షితం కావటం లేదు కదా! సదా బాబా స్మృతిలో తయారుచేసిన బ్రహ్మాభోజనాన్ని తినేవారే కదా, పక్కాయేనా చిన్నతనం నుండి సేవపై అభిలాషను పెంచుకోండి. చదువుకోండి మరియు చదివించటం కూడా నేర్చుకోండి. చిన్నతనంలోనే తెలివైనవారిగా అయిపోతే పెద్దవారైన తర్వాత నలువైపుల సేవకు నిమిత్తం అవ్వవచ్చు. స్థాపన ఆదిలో దాదీలందరు చిన్న చిన్న పిల్లలుగా ఉండేవారు, వారు ఇప్పుడు ఎంత సేవ చేస్తున్నారో కదా! మీరు వారి కంటే తెలివైనవారిగా అవ్వాలి. మీరు రేపటి అదృష్టం. రేపు భారతదేశం స్వర్గం అవబోతుంది కనుక మీరు రేపటి అదృష్టం. ఎవరు మిమ్మల్ని చూసినా కానీ వీరు సాధారణ కుమారీలు కాదు, విశేష కుమారీలు అని అనుభవం చేసుకోవాలి.

ఫరిస్తా స్థితియను
మెరిసే దుస్తులలో...
సర్వఖజానాలు, గుణాల సంపన్నతయను
సాగరపు ఒడ్డున...
ఉన్నతస్థితియను
పర్వతపు అంచున...
శీతలతయను వెన్నెల మాటున...
సమానతయను సామీప్యతలో...
ఆత్మిక ప్రేయసివై
ప్రియ శివబాబాను కలుసుకో...